# పర్యాటక రంగంపై విద్యార్థుల్లో ఆసక్తి అభిరుచి కలిగి ఉండాలి

## ఇండియా టూరిజం నోడల్ ఆఫీసర్ రబి రత్న సేనాపతి



పెనమలూరు ఆగస్టు 9 (ఆంధ్రపత్రిక ):వైయస్ఆర్ తాడిగడప మున్సిపాలిటీ పరిధి కానూరు సిద్ధార్థ అకాడమీ వారి కెసిపి సిద్ధార్థ ఆదర్శ రెసిడెన్షియల్ పబ్లిక్ స్కూల్లో నూతన విషయాల అవగాహనకు, భవిష్యత్తు విజ్ఞాన సముపార్జనకై యువ టూరిజం క్లబ్ ప్రారంభోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు . భారత ప్రధానమంత్రి ఆదేశాల అనుసరించి పర్యాటక మంత్రిత్వ శాఖ ఇండియా టూరిజం నోడల్ ఆఫీసర్ రబి రత్న సేనాపతి మాట్లాడుతూ విద్యార్థులలో పర్యాటక అవకాశాల గురించి తెలుసుకొని, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని అభినందిస్తూ, పర్యాటక రంగం పట్ల ఆసక్తిని, అవగాహనను, అభిరుచిని పెంపొందించే భారతీయ పర్యాటక యువ రాయబారులను పెంపొందించాలన్నారు.చేతన్ జాఫర్ అసిస్టెంట్ మేనేజర్ బాల బాలికలు అందరిచేత టూరిజం ప్రతిజ్ఞను చేయి ంచారు. ప్రతిజ్ఞలో భాగంగా ప్లాస్టిక్ వాడకం తగ్గించుట, పరిస రాలతో పర్యావరణంతో స్నేహంగా మెలగుట, మనం వెళ్లిన పర్యాటక ప్రాంతంలోని పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుట, పరిసరాల పట్ల బాధ్యత కలిగి ఉండుట, ఇతర సాంప్రదాయాలను, సంస్కృతిని ఎగతాళి చేయకుండా గౌరవించుట మొద లైన విషయాలు విద్యార్థి చేత ప్రతిజ్ఞగా చేయించారు.పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ మాట్లాడుతూ టూరిజం క్లబ్ యొక్క కార్యక్రమాలలో బాలబాలికలు పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలను, జట్టు పని, పరిస రాల పట్ల బాధ్యతను పెంపొందిం చుకోవచ్చు అని చెప్పారు. ఈ క్లబ్ ద్వారా విద్యార్థులు వేరువేరు ప్రాంతాలను సందర్శించే అవకాశం కూడా ఉంటుందన్నారు. ఆచార వ్యవహారాలు, ఆహారపు అలవాట్లు కూడా తెలుసుకోవ చ్చు అని చెప్పారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మనో జ్ కర్మాకర్ మాట్లాడుతూ ఈ క్లబ్బులో ఉపాధ్యాయ సమన్వ యకర్తగా శ్రీయుం రాఘవేంద్ర గారిని, విద్యార్థి కార్యదర్శులుగా మాస్టర్ ఎస్. శశాంక్, మాస్టర్ రేవంత్ రాయ్ రోలన్ అనే ఇద్దరి ని నియమించినట్లుగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్, ఇండియా టూరిజం, రబి రత్న సేనాపతి, అసిస్టెంట్ మేనేజర్ చేతన్ జాఫర్, పాఠశాల కన్వీనర్ వీరపనేని శశికళ, పాఠశాల ప్రిన్సిపల్ మనోజ్ కర్మాకర్, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ సాయి కృష్ణ, తదితర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.